ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
ఆదివారం 30, ఏప్రిల్ 2023 8 పేజీలు



మే 5లోగా నూతన కలెక్టరేట్

# నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నూతన కలెక్టరేట్‌లో గదులను పరిశీలిస్తున్న కలెక్టర్

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* నూతన సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబ oధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. శనివారం రోజు పలువురు అధి.కారులతో కలిసి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి నూతన సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించారు.

2 లో..



మావోయిస్టు కార్యకలాపాలు చేపడుతున్న ఇద్దరు...

# వ్యక్తులు అరెస్టు

వివరాలు 2 లో..



- విప్లవ సాహిత్యం, పేలుడు పదార్థాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలు చేపడుతున్న ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట మండలం, జిల్లెడ గ్రామానికి చెందిన కోట ఆనందరావు, నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొరిటికల్ గ్రామానికి చెందిన చెన్నగోని గణేష్ అలియాస్ అభిరామ్, సూర్య(ఇద్దరు వ్యక్తులను) అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ తెలిపారు. వారినుండి విప్లవ సాహిత్యం, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసు కున్నట్లు వివ రించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా

# నిర్వహించాలి

2 లో..



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్.డి.ఓ.లు డి.వేణు, శ్యామలాదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్‌కుమార్‌తో కలిసి మండలాల తహసిల్దార్లతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్ష సమావేశం నిర్వహించారు.



పశుపోషణ, ఇతర పద్ధతులపై

# రైతులకు శిక్షణనివ్వాలి

- కలెక్టరేట్‌లో ఘనంగా పశువైద్య దినోత్సవ వేడుకలు

2 లో..

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ప్రపంచ పశువైద్య దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, శాఖలో అండమార్పిడి, కృత్రిమ గర్భాదారణ, తదితర వాటిని అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు మేలుజాతి దూడలను అందించాలని అన్నారు.

సమీకృత కలెక్టర్ భవనాన్ని త్వరితగతిన

# సిద్ధం చేయాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలోని నస్పూర్‌లో నిర్మితమవుతున్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) పనులను త్వరగా పూర్తి చేసి మే మాసంలోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం రోజున సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను రోడ్లు-భవనాల శాఖ ఈఈ రాముతో కలిసి తనిఖీ చేశారు.

2 లో..

పల్లె ప్రకృతి వనాల సంరక్షణకు

# ప్రత్యేక చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :* తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన సహజవాయువు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.

2 లో..

# మావోయిస్టు కార్యకలాపాలు చేపడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ మేరకు శనివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి, వివరాలు వెల్లడించారు.

**-వివరాల్లోకి వెళితే....**

కోట ఆనందరావు స్వగ్రామం జిల్లెడ ప్రాణహిత నదికి సమీపంలో ఉంది. దీంతో సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు వారి గ్రామానికి వెళ్లేవారు. చిన్నతనం నుంచి సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షితుడయ్యాడు. అటవీ ప్రాంతంలో సిపిఐ మావోయిస్టు నేతలు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్, బండి ప్రభాకర్ అలియాస్ ప్రభాత్‌లతో పలుమార్లు సమావేశమై వాట్సప్ కాల్స్, ఇతర సీక్రెట్ యాప్స్‌లో టచ్‌లో ఉన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ ఎంఏ ఫిలాసఫి పూర్తి చేసి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఇప్పుడు పాపని నాగరాజు స్థాపించిన "కుల నిర్మూలన వేదికలో" సెక్రటరీగా పనిచేస్తూ,



హైదరా బాద్‌లో అద్దె గదిలో ఉంటూ తన జీవనో పాధి కోసం క్యాటరింగ్ బాయ్‌గా కూడా పనిచేస్తున్నాడు. అతను సోయం చిన్నయ్య, సిడం జంగ్‌దేవ్, కోట సతీష్,(అతని తమ్ముడు), సెడ్మాక నగేష్ నాద్, పోర్శెట్టి ధర్మయ్య ఇతరులతో పాటు పీపుల్ ఫ్రంటల్ ఆర్గనేజేషన్స్‌లో పనిచేస్తున్నారు. అలాగే దళం సభ్యులను చేర్చుకోవడం, వారికి వస్తువులు కొనుగోలు చేయడం, సరఫరా చేయడం, ఆహారం ఏర్పాటు చేయడం, పోరాట యోధులను పర్యవేక్షించడం వంటివి సీపిఐ మావోయిస్టు పార్టీ కోసం కష్టపడి పనిచేయడంతో పాటు కాంట్రాక్టర్ల నుంచి పార్టీకి నిధులు వసూలు చేసి సిపిఐ పార్టీకి అప్పగించారు.

**-ఇలా పట్టుబడ్డారు...**

చెన్నగోని గణేష్ అలియాస్ అభిరామ్ అలియాస్ సూర్య హైదరా బాద్‌లోని చెన్నైలోని అమృత కళాశాలలో హోటల్ మెనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి, హైదరాబాద్‌లో క్యాటరింగ్ బాయ్‌గా పని చేస్తున్నారు. ఒకరి నొకరు పరిచయం చేసుకున్నారు. అదే విధంగా సిపిఐ మావోయిస్టుల పట్ల ఇద్దరూ ఒకే భావజాలం కలిగి ఉన్నందున స్నేహితులుగా మారారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాగజ్‌నగర్ రూరల్ సిఐ నాగరాజు, పెంచికల్‌పేట పోలీస్ సిబ్బందితో కలిసి అగర్‌గూడ గ్రామ శివారు గుట్టల వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించుచుండగా పైన తెల్పిన కోట ఆనందరావు, చెన్నగోని గణేష్ అనుమానాస్పదంగా ద్విచక్రవాహనంపై బెజ్జూర్ అటవీ ప్రాంతానికి వెళ్తుండగా, వారిని పట్టుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వర రావు, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, కాగజ్ నగర్ రూరల్ సిఐ నాగరాజు, పెంచికల్ పేట ఎస్ఐ విజయ్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా పాల్గొన్నాం

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బంధిగా నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, జిల్లాలో దాదాపు 2లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి 2వేల 60రూపాయలు, సాధారణ రకానికి 2వేల 40రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఆయా మండలాల తహసిల్దార్లు కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరపడంతో పాటు, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్లాలలోనే ధాన్యాన్ని శుభ్రం చేసి తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబధనలకు మేరకు ధాన్యాన్ని తరలించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో త్రాగునీరు, నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, వరిధాన్యం విక్రయించిన ప్రతి రైతకు సంబంధిత రశీదు తప్పనిసరిగా అందించాలని, కొనుగోలు కేంద్రం పరిధిలో ట్యాగ్ అయిన మిల్లుల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. అధికారులు ఏజెన్సీ ప్రతినిధుల సమన్వయంతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే ఏజెన్సీలను రద్దు చేయాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సందర్భంగాకొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల నుండి త్వరితగతిన మిల్లుకు తరలించేలా అధికారులు చొరవ చూపాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు. పకడ్బంధీగా వరిధాన్యం ప్రక్రయ నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నం. 6303928682ను ఏర్పాటు చేయడం జరిగిందని, సందేహాలు, సలహాల కొరకు సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ లాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన సహజవాయువు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం జిల్లాలోని జైనూర్ మండల కాసిపేట, మర్మగూడ, బాబుల్‌గూడ, మామడ గ్రామాలలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీ నర్సరీలు, మిషన్ భగీరథ, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ పనులను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిఆల్ల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ



పల్లె ప్రకృతి వనాలలో నాటిన మొక్కలకు సకాలంలో నీటిని అందించి సంరక్షించాలి, చనిపోయిన వాటి స్థానంలో నూతన మొక్కలు నాటాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీలలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా జిలాళ్లలోని ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధ జలం సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలోగా సిద్ధం చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టర్ భవనాన్ని త్వరితగతిన సిద్ధం చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** జిల్లాలోని నస్పూర్‌లో నిర్మితమవుతున్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) పనులను త్వరగా పూర్తి చేసి మే మాసంలోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం రోజున సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను రోడ్లు-భవనాల శాఖ ఈఈ రాముతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అన్ని ఒకే చోట లభించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) నిర్మాణ పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరిగతిన పూర్తి చేయాలని తెలిపారు. భవన సముదాయంలో ప్రభుత్వ శాఖలకు కేటాయించిన కార్యాలయ గదులలో విద్యుత్ సరఫరా, త్రాగునీటి ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వివిధసేవల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు కూర్చునేందుకు కూర్చీలు, త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, భవన ఆవరణలో పచ్చని ఆహ్లాదకర వాతవరణం ఉండే విధంగా గడ్డి, మొక్కలను పెంచాలని, కార్యాలయానికి చేరుకునే అంతర్గత రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పని చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.



# మే 5లోగా నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** బ్లాక్‌ల వారీగా ప్రతీ గదిని పరిశీలిస్తూ కప్‌బోర్డ్స్, వైరింగ్, విద్యుత్ తదితర వాటిని వెంటనే పూర్తిచేయాలని, కలరింగ్, సిమెంట్ పడినచోట శుభ్రం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ వచ్చేనెల మొదటి వారంలో ఒక బ్లాక్ పూర్తిగా పెండింగ్ లేకుండా లిఫ్ట్ విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్, తదితర నిర్మాణం పనులు పూర్తిచేయాలన్నారు. అలాగే సుందరీకరణ పనులు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, మొదలగు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వచ్చే నెల వారం, పదిరోజుల్లో ముఖ్యమంత్రిచే నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం ఉన్నందు వల్ల మే 5లోగా అన్ని పనులు పూర్తిచేయాలని కంట్రాక్టర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారి వి.అశోక్, ఉద్యానవన శాఖ అధికారి శ్యామ్ రావ్ రాథోడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణ, ఇతర పద్ధతులపై

# రైతులకు శిక్షణనివ్వాలి

**- కలెక్టరేట్‌లో ఘనంగా పశువైద్య దినోత్సవ వేడుకలు**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** అదేవిధంగా జిల్లాలో పాడి అభివృద్ధికి, రైతులకు పశు పోషణ, పశుగ్రాసాల పెంపకం, దిగుబడిపై పెరటికోళ్ల పెంపకం, పొట్టేలు పిల్లల పెంపకంలో శిక్షణ తరగతులు నిర్వహించి జిల్లాలో పాలు, మాంసం గుండ్ల ఉత్పత్తిని పెంపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన జిల్లా అధికారులను కలెక్టర్ సన్మానించారు. వారిలో డాక్టర్ ప్రభాకర్, డా.గజ్జారాం, డా.నారాయణరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా.శంకర్, జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారులు, రిలయన్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణమే సురక్షితం, సుఖవంతం

**- ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్**
**- నర్సాపూర్(జి)లో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ప్రయాణీకులు ఆర్టీసీలోనే ప్రయాణించాలని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖవంతంగా ఉంటుందని ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ అన్నారు. నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని, ఆర్టీసీలో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలన్నారు. విహారయాత్రలకు, పెళ్లిళ్లకు ప్రత్యేక బస్సులు ఇస్తామని ముందుగా బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే అర్హులైన దివ్యాంగులకు బస్సు చార్జీలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ.ఎ రాంరెడ్డి, రమేష్, కాంతమ్మ, ప్రేమల, రాజేశ్వర్, ఆర్టీసీ సిబ్బంది, మంజులాపూర్ రమేష్, ఎల్.నర్సయ్య, టివి రమణ పాల్గొన్నారు.

# మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్‌రెడ్డి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ప్రతీ నెల చివరి ఆదివారం రోజు జరిగే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, ప్రజలు విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలో మండల బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమం ఈనెల 100వ ఎపిసోడ్ పూర్తి చేసుకోవడం జరుగుతుందని, ప్రపంచంలోనే ఈ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నేడు జరుగబోయే మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ కార్యకర్తలు, ప్రజలందరూ వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొరిపెల్లి లింగారెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, దేవెంధర్‌రెడ్డి, లింగం యాదవ్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ నర్సయ్య, సీనియర్ నాయకులు రాములు, గోవర్ధన్‌రెడ్డి, గంగాధర్, దేవన్న, పి.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్**

ముధోల్, ప్రభాతవార్త : సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్ అన్నారు. శనివారం ముధోల్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో మే ఒకటవ తేది నుంచి 31వ తేది వరకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డిఈవో రవీంధర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబుల ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు. క్యాంపు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లలోపు విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు క్రీడలు, 9 నుంచి 10 గంటల వరకు ఆంగ్లం, గణితం, విజ్ఞానశాస్త్రం అంశాల బోధన సమ్మర్ క్యాంపులో నిర్వహిస్తారని తెలిపారు. గత రెండేళ్లుగా పాండమిక్ పీరియడ్ వల్ల విద్యార్థులు ఆటల పోటీలకు దూరంగా ఉన్నారని, కరోనా తర్వాత విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు అలవాటుపడ్డారని, వాటిలోవీడియో గేమ్స్, కార్టూన్స్ చూస్తూ శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారని అన్నారు. వీటి నుంచి విముక్తి కలిగించడానికి ఈ శిభిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆటల పట్ల అవగాహన పెంచేందుకే జిల్లా కలెక్టర్ చొరవతో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. 15 సంవత్సరాల విద్యార్థులు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపుకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు నీటి సదుపాయం, స్నాక్స్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అమీర్‌ఖాన్, పంచాయతీ ఈవో పవన్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి చేయూతనందించిన మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని జామ్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఉరే జ్యోతి అనే మహిళకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో అంబులెన్స్‌లో మెరుగైన చికిత్సల నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలుతెలిపారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్**

సారంగాపూర్, ప్రభాతవార్త :



దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతీనెల చివరి ఆదివారం రోజున జరిగే టటువంటి మన్‌కీ బాత్ కార్యక్రమం ఈనెలతో 100వ ఎపిసోడ్ పూర్తి చేసుకోవడం జరుగుతుందని, ప్రపంచంలో ఏ కార్యక్రమం కూడా ఇంతపెద్ద ఎత్తున విజయవంతం కాలేదని, కానీ నేడు జరిగేటటువంటి మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ప్రపంచ రికార్డును సృష్టించబోతుందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని కార్యకర్తలు, ప్రజలందరూ వీక్షించి విజయవంతం చేయాలని కోరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో ఆర్డినేటర్ బర్కుంట నరేంధర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిరుమల చారి, గుంటుకు నవీన్, తేజు నాయక్, మేకల నవీన్, మైస శేఖర్, రవి, అంబాజీ, జీవన్, వినోద్, నవీన్, రంజిత్‌లు ఉన్నారు.

**నిర్మల్ వార్త**

## చింతకుంటలో శ్త్రాసవేత్త వరిక్షేత్ర సందర్శన

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామంలో లక్కడి రాజేంధర్‌రెడ్డి(సర్పంచ్) విత్తనఆలు వెదజల్లడం ద్వారా వేసిన వరిక్షేత్రాన్ని శనివారం ముధోల్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్, ఏఈవో శ్రీనివాస్, రైతులు సందర్శించడం జరిగింది. సర్పంచ్ తనకు చెందిన 20 ఎకరాల్లో వరి వెదజల్లే పద్దతి ద్వారా వేయడం జరిగింది. దీని ద్వారా ఎకరానికి 5 నుంచి 6 వేల రూపాయల వరినాటే ఖర్చు తగ్గుతోంది. అదేవిధంగా దిగుబడిలో ఎలాంటి వ్యత్యాసం లేకుండా నాటే పద్దతి కంటే మంచిగా పంట వచ్చిందని సర్పంచ్ అనుభవపూర్వకంగా చెప్పారు. వానాకాలంలో డ్రమ్ సీడర్ పద్దతి ద్వారా నాటు వేసి ఖర్చులు తగ్గించుకుని దిగుబడి సాధించాలన్నారు. రైతులు సైతం పై పద్దతి ద్వారా వరి వేయడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు.

## బస్సులో పోగొట్టుకున్న డాక్యుమెంట్లు అప్పగింత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిజాబాద్ నుంచి నిర్మల్ వస్తూ నిర్మల్ డిపో బస్సులో విలువైన ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ కవర్ మరిచిపోయి నిర్మల్ బస్టాండ్‌లో దిగిపోయాడు. ప్రయాణీకులందరూ దిగిపోయాక డ్యూటీ కండక్టర్ ఎ.డి నాథ్ బస్సును చెక్‌చేయగా ఈ కవర్ దొరికింది. ఆన్ డ్యూటీ కంట్రోలర్ కె.ఎం రెడ్డికి అందజేశారు. కవర్లో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా సదరు ప్రయాణీకుడు శ్రీకృష్ణను నిర్మల్ బస్టాండ్‌కు పిలిపించి డిపో మేనేజర్ ఎన్.సాయన్న కవర్ అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ ఎడి సాయినాథ్‌నడ డిపో మేనేజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్‌లు శ్యామ్ సుందర్, కె.ఎం రెడ్డి పాల్గొన్నారు.

## నిర్మల్ ఆర్టీసీ స్టాల్ యజమానులతో సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న ఆధ్వర్యంలో శనివారం రోజు బస్టాండ్‌లో స్టాల్ యజమానులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సముదాయంలో ఉన్న స్టాల్స్ యజమానులతో డిపో మేనేజర్ సాయన్న మాట్లాడుతూ సకాలంలో అద్దె ప్రతీనెల 10వ తేదిలోపల చెల్లించాలని కోరారు. రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ సంధాని మాట్లాడుతూ స్టాల్స్ యజమానులు ఈనెల నుంచి ఆన్‌లైన్‌లోనే దుఖాణాల అద్దె చెల్లించాలని అందరూ దుకాణ దారులందరూ టిఎస్‌ఆర్టీసీ వెండర్ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్ ద్వారానే డబ్బులు చెల్లించాలని ఆయన తెలిపారు. జూన్ 1వ తేది నుంచి నగదు తీసుకోబడదు. ఆప్ ద్వారా ఆన్‌లైన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ కె.ఎం రెడ్డి, రిజ్వాన్ మతిన్ ఖాన్, సమీర్, వాహిద్, ఖాదర్, శ్రీధర్, సాయి, స్టాల్ యజమానులు పాల్గొన్నారు.

# రైతులు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

దండేపల్లి, ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించారు. చింతపల్లిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టమే కాకుండా ఎన్నో ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణం చేసి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, సహకార సంఘం అధ్యక్షులు కసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పడిగెల శంకర్ రావు, నాయకులు అక్కల కొమురయ్య, గొర్ల మధుకర్, అక్కల రాజు, అక్కల సత్తయ్య, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో సింగరేణి సివిక్ కాంట్రాక్టు కార్మికుల మేడే పోస్టర్ల విడుదల

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి స్టేషన్ రోడ్డు కాలనీలో సింగరేణి సివిక్ కాంట్రాక్టు కార్మికుల 137వ మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యం.డి చాంద్ భాష మాట్లాడుతూ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం దాకా తమపై అత్యంత దారుణంగా సాగుతున్న శ్రమదోపిడికి వ్యతికేకంగా ఎనిమిది గంటల పనిదినం అమెరికన్ కార్మిక వర్గం పోరాడింది. ఏ మార్కెట్ కేంద్రంగా జరిగిన కార్మిక ప్రదర్శనలో కొందరిని పోలీసులు కాల్చి చంపారు. కొందరిని ఉరి తీశారు 8 గంటల పని దినంకై పోరాడిన విప్లవ యోధులు అందరికి ఐఎఫ్‌టియు విప్లవ జోహార్లు అర్పిస్తుంది. చికాగో అమరవీరుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచ నలుమూలల కార్మిక వర్గ హక్కులకై అనేక పోరాటలు జరిగాయి. అనేక హక్కులు సౌకర్యాలు సాధించుకున్నారు. ఈ పోరాటాలలో జరిగాయి. అనేక హక్కులు సౌకర్యాలు సాధించుకున్నారు. ఈ పోరాటాలలో భాగంగానే తలొగ్గిన నాటి నుండా నేటి వరకు ఉన్నటువంటి పాలకవర్గాలు కార్మికులకు చట్టాలు రూపొందించాయి. కానీ చట్టబద్ధమైన ఆ హక్కులు కల్పించడానికి పాలకవర్గాలు ఏనాడు పూనుకోలేదు, చట్టబద్ధహక్కులు కూడా అమలు చేయాలని కార్మిక వర్గం నిరంతర పోరాటాలు చేస్తూనే ఉన్నది. దేశంలో స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు అవుతున్నప్పటికి ఈ కార్మిక వర్గ చట్టాలను హక్కులను పరిరక్షించడంలో అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. జాతీయత, దేశభక్తి కోసం మాట్లాడే నేడు కేంద్రంలో ఉన్న మోడి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోట్లకు వాడుకునే బానిసల కింద దిగజార్చి కార్పోరేట్ల కాళ్ల కింద బానిసలుగా చేసింది. జాతీయ పరిశ్రమల అన్నింటిని ఆదాని అంబానీ లాంటి బడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నది. హక్కుల కోసము సౌకర్యాల కోసము తను అనుసరించే పాసిస్తూ విధానాలను అణిచివేతను ఎదిరించి మాట్లాడే గొంతులను అణిచివేస్తున్న. ప్రైవేటికరణ విధానాలను శరవేగంగా అమలు చేస్తూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులతో నింపి వేస్తున్నది. నామమాత్రపు వేతనంతో, బానిసలుగా పని చేయించుకుంటున్నది, రాష్ట్రంలోని టిఆర్ఎస్,(బీఆర్ఎస్) అరి చేతిలో వైకుంఠం చూపిస్తూ అనేక హామీలను ఇచ్చింది. ఆ హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చివేసింది. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలు రైతులు కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సంఘాలను నాయకులను అణిచివేస్తూ తన పాలనను కొనసాగిస్తున్నది. కేంద్రం చేపట్టిన ప్రైవేటికరణ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలకు పిలపునిచ్చినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం, తెలంగాణలోని ఏకైకక పెద్ద పరిశ్రమ సింగరేణిలో అమలు జరుగుతున్న కాంట్రాక్టీకరణను ప్రైవేటికరణను ప్రోత్సహిస్తూ ద్వంద విధానలను అనుసరిస్తున్నది. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి స్థాయిలో కేసిఆర్ విస్మరించారు. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో, కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ సమస్యను గాలికి వదిలేసింది. పై డిమాండ్ల కోసం పోరాడుతున్న విప్లవ కార్మిక సంఘాలను వాటికి నాయకత్వం వహిస్తున్న నాయకులను అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మిక దర్గానికి మరింత బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించడం తప్ప మరో గత్యంతరం లేదు. చికగో అమరవీరుల స్ఫూర్తితో, దేశంలో కార్మిక వర్గం కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలతో మరింత బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సి ఉంది. కార్మిక వర్గం పోరిడి సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులు సౌకర్యాలతో పాటు నేడున్న పరిస్థితుల్లో ఇంకా అనేక చట్టబద్ధమైన హక్కులు సాధించుకోవడానికి చికగో మృతవీరుల స్ఫూర్తితో బలమైన కార్మిక వర్గ పోరాటాలు నిర్మించి ఉద్యమించడమే చికాగో అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు, భాను, సునీత, సురేష్, పోసక్క, చంద్రకళ, అమృత, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, కమల, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం

**-జీవిత భీమా పాలసీలు, ఆవశ్యకతపై అవగాహన**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున కామర్స్ విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. జీవిత భీమా సంస్థ బెల్లంపల్లి కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ వెంకట మహేష్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై భీమా పథకాలు వినియోగం ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కామర్స్ అధ్యాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవిత భీమాతో ధీమా బెల్లంపల్లి జీవిత భీమా సంస్థ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ వెంకట మహేష్ మాట్లాడుతూ, జీవిత భీమా పాలసీల గురించి విద్యార్థులకు సంపూర్ణంగా వివరించారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి కూడా జీవితమే ఉండవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. జీవిత భీమా ద్వారా సంబంధిత వ్యక్తులు మరణించిన తర్వాత కూడా కుటుంబానికి ఆసరాగా ఉంటారని పేర్కొన్నారు. కుటుంబ పెద్ద చనిపోతే మిగతా కుటుంబం అంతా ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు జీవిత భీమా పాలసీలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా జీవిత భీమా సంస్థ జోనల్ మేనేజర్, ఎల్ఐసి ఏజెంట్ల రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ సిఎల్ఐఎ బల్లా చంద్రమోహన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్య,జీవిత భీమా పాలసీలు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. తద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా వచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత, కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి, అధ్యాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, పైడాకుల రవి, సరిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీతకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

కార్మిక రత్న అవార్డు గ్రహిత బిఆర్ఎస్ నాయకుడు, పెద్దపల్లి మల్లిపుల్ మజ్దూర్ సంఘం కాంట్రాక్టు కార్మిక నాయకులు ఇజ్జగిరి భూమయ్యకు అవార్డు వచ్చిన సందర్భంగా ఎన్టీపీసీ ఏరియాలో ఆయనకు పూలబొకే అంద జేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు మహేష్, శేఖర్, శంకర్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిలో హాలర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన బింగి రాజయ్యను గని ఎస్ఓఎం ఇ.స్వామిరాజు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గని ఎస్ఓం ఇ.స్వామిరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో బింగి రాజయ్య సింగరేణి సంస్థకు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, సంక్షేమాధికారి పాల్ సృజన్, పిట్ ఇంజనీర్ రాజగోపాలచారి, ఇంజనీర్ కృష్ణ, సర్వే అధికారి పిచ్చేశ్వర్ రావు, వెంటిలేషన్ అధికారి శంకర్, అండర్ మేనేజర్లు సాత్విక్, పరమేశ్వర్ రావు, తెబొగకాసం పిట్ కార్యదర్శి జంపయ్య, బుస్స రమేష్, కిషన్ రావు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

**-ఆర్కే 7గని మేనేజర్ సాయిప్రసాద్**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ పురోభివృద్ధిలో తమ తోడ్పాటు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేలు వెలకట్టలేనివి ఆర్కే 7గని మేనేజర్ సాయిప్రసాద్ అన్నారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేసి, పదవీ విరమణ పొందిన వలసని మల్లయ్యను గని మేనేజర్ సాయిప్రసాద్ శనివారం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన కార్మికునికి సర్వీస్ బెన్‌ఫిట్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గని మేనేజర్ సాయిప్రసాద్ మాట్లాడుతూ వలసని మల్లయ్య సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాల ద్వారా చేరుతున్న యువ కార్మికులు రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించి తమ జీవితాన్ని బంగారు బాట వేసుకోవాలని, యువ ఉద్యోగులు, సీనియర్ ఉద్యోగల సూచనలు పాటిస్తూ వృత్తిలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి రవిశంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మెండే వెంకటి, ఇంజనీర్ రమేష్, అండర్ మేనేజర్లు వెంకటరాము, రవీందర్, వాసు దేవేందర్, శశాంక్ సాయి, సంక్షేమ అధికారి శాంతన్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్ రావు, టిబిజికెఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రౌతు సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, ఏఐటియూసి నాయకులు కిషన్ రావు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**-దండేపల్లి ఎస్ఐ కె.ప్రసాద్**

దండేపల్లి, ప్రభాతవార్త



హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని రాజ్యంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అగాహన కలిగి ఉండాలని దండేపల్లి ఎస్ఐ కె.ప్రసాద్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తపేట( కాగజ్‌నగర్) ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటి ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జడ్పీ వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు వద్ద నుండి మొక్కజొన్న మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం మొక్క జొన్న పంటకు క్వింటాళుకు రూ. 1962 మద్దతు ధర కల్పిస్తున్నందున రైతులు ఎవ్వరూ కూడా దళారులకు తక్కువ ధరకు తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన మొక్కజొన్న పంట ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు అయి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మండల ఎంపీపీ చీపురిశెట్టి శంకర్, పీఏసీఎస్ చైర్మన్ ఉమా మహేశ్వర్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి సెక్రటరి భాస్కర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, నాయకులు బోడపెల్లి రాజన్న, ధర్న రాములు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యూకేషన్ సీఈఈ బృందం శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో కాగజ్‌నగర్‌లో బహుళ ప్రయోజన పారిశుద్య కార్మికుల సామర్థ్యాల పెంపుదల మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పేపర్ మరియు ప్లాస్టిక్ వ్యర్థాలపై నిర్వహణ, విభజన ప్రక్రియ 5 కేటరిరీలు రికవరి,రీసైకిల్, రీడ్యూస్, రీయూజ్ వంటి వాటిపై అవగాహన నిర్వహించారని రూరల్, అర్బన్ టౌన్ ఏరియాలలో ప్లాస్టిక్‌లను తిరస్కరించాలని శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో 55 మంది ఎంపిడబ్ల్యూ పనులు, 11 గ్రామ పంచాయతీలు వంజిరి, బురదగూడ,గోరెగావ్,బారెగూడ, భట్టుపల్లి, బోడపల్లి, కోసిని,రేగులగూడెం, గన్నారం, అనుకోడ, గ్రమ పంచాయతీల పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరి శంకర్, ఎంపీపీ



చీపిరిశెట్టి శంకర్, సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గగిరి, చీఫ్ మేనేజర్ రమేష్‌రావు, తుమ్మ రమేష్, సుదీర్, అశోక్, సీఈ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల ద్వారానే హక్కును సాధించుకోవచ్చు

**- మాలి మహాసంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్**

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చని, 22 ఏళ్లుగా ఎస్టీ హోదా కోసం పోరాడుతున్న మాలీలు పూర్తిస్థాయిలో ఎస్టీ హోదా లభించే వరకు పోరాడుతూనే ఉంటారని మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలో సాలెగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పూలాజి బాబా ధ్యాన మందిరం ముందర జరిగిన మాలీ ఆత్మ గౌరవ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో తీర్మాణం చేసి మాలీలకు ఎస్టీ హోదా లభించేందు వరకు మాలీలు పోరాడుతూనే ఉంటారని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మాలీల ఆత్మ భవనం కోసం స్థలం కేటాయించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, కోవలక్ష్మి, జిల్లా కలెక్టర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. భవన నిర్మాణం కోసం 20 లక్షలు కేటాయించడం టెండర్లు కూడా పూర్తి కావడం చేత వెంటనే పనులు పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ అలీ బిన్ అహ్మద్, మార్కెట్ కమిటి చైర్మన్, ఎంపిటిసి మల్లేష్, ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షులు రేగుంట కేశవరావు, బీజీ సంఘం జిల్లా అధ్యక్షులు రూపునాథ్ రమేష్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సాంబయ్య సెండే ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్, జిల్లా పటేళ్ల సంఘం అధ్యక్షులు నారాయణ షిండే, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు న్యాయ సలహా సదస్సులో పాల్గొన్న సివిల్ జడ్జి రవి

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*

సిర్పూర్(టి) మండలంలోని స్థానిక రైతు వేదికలో రైతు న్యాయ సలహా సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే చట్టాలు ఉన్నాయని ప్రతీ మనిషి గర్భంలో ఉన్నప్పటి నుండి చనిపోయిన తర్వాత కూడా చట్టాలు ఉపయోగపడతాయని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, రైతుకలు రుణమాఫి విషయంలో నైనా చనిపోతే ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఇన్సురెన్స్ విషయంలోనైనా బ్యాంకింగ్ సంబంధించిన ప్రతీ విషయంలోనూ పంటల విషయంలోనైనా అవగాహన కలిగి విత్తనాలలు విషయం తగు జాగ్రత్తలు తీసుకొని రైతులకు నష్టం కలగకుండా జాగ్రత్త పడాలని స్థానిక డీలర్లు చట్టరిత్య నిబంధనలు కలిగిన విత్తనాలకు కొనుగోలు చేసేలా రైతులకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతీ శనివారం రైతుల కోసం ప్రత్యేకమైన రోజుగా కోర్టులో న్యాయ సలహాల కోసం రైతుల న్యాయం కోసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డీఈఓ



న్యాయమూర్తులు, ఎంపిటిసి సోహెల్, తుకారాం, రైతులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

**- వీవోఏల మండల అధ్యక్షులు కమిళ రాజు**

*ముధోల్, ప్రభాతవార్త :*

వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ముధోల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రోజు 11వ రోజుకు చేరుకుంది. ముధోల్ మండల అధ్యక్షులు కమిళ రాజు మాట్లాడుతూ వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల, సాధారణ భీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా సంఘాలకు రావాల్సిన అభయహస్తం డబ్బులు చెల్లించాలన్నారు. అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో కార్యదర్శి కెర్బ, కోశాధికారి శ్రీలత, ఉమేష్, రమాదేవి, సునంద, పోశెట్టి, రాజు, ఫాతిమా, జ్యోతి, మమత, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## పంట పొలాలను సర్వే చేసిన ఏఈఓ శ్రీనివాస్

*సిర్పూర్(టి),ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి ఏఈఓ శ్రీనివాస్ అకాల వర్షానికి నేలకొరిగిన వరి పంటలను శనివారం పరిశీ లించారు. ఇట్టి నివేదికలు పై అధి కారులకు పంపిస్తామని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో పండరి నాథ్, కామ్రే విలాస్, లెక్కల బండయ్య, లెక్కల బాబురావు, సురేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



సింగరేణి, ఆర్టీసిలలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దివాకర్, భోగె ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు జీవోలను గెజిట్ ఇచ్చి అమలు చేయాలని పేర్కొన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రతీ కార్మికునికి పీఎఫ్ ,ఈఎస్ఐ గ్రాటివిటి బోనర్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యాక్షుడు పిడుగు శంకర్, నాయకులు లోనరే దివాకర్, డి. శ్రీకాంత్, బాస్కర్, షపిక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ కార్యదర్శులుగా అవకాశం కల్పించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



జిల్లాలోజూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉన్నందున గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లకు ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శులుగా అవకాశం కల్పించాలని శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డల వెంకటేశం ఆధ్వర్యంలో కాబోబార్లు ఇంచార్జి డీపిఓ సురేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంచార్జి పంచాయతీ కార్యదర్శులుగా కారోబార్లను నియమించి తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నాగేష్, సత్యనారాయణ, విట్టు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

బేల,ప్రభాతవార్త:



పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు అభివృద్ధికి అమడదూరంలో ఉన్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై పోరాటానికై వస్తున్న మీ ఆడపడుచుగా కార్యక్రమంలో భాగంగా బేల మండలంలోని గిరిజన గ్రామాలైన దౌన, రెనిగూడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలు వాగు పక్కనే ఉండడంతో వర్షాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీ మేరకు వాగుపై సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, దౌన గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం నాసిరకంగా చేయడంతో వర్షాలకు కూలిపోయిందని, వెంటనే బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట నాయకులు జితేందర్, దినేష్, సురేష్, క్రాంతి, సంతోష్, విజయ్ గన్నోజి, కాంత, అశ్విన్, అనూప్, శివకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో జేపీఎస్‌లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బీఎస్పీ జిల్లా నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు చేసిన సేవలు హర్షణీయమన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి గ్రామాలలో హరితహారం, క్రీడా ప్రాంగణాలు, శ్మశాన వాటికలు, శానిటరీ పనులను సమర్థవంతంగా నిర్వహించిన వారికి ఇప్పటి వరకు రెగ్యులర్ చేయకపోవడం బాధాకారమన్నారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, జిల్లా సంయుక్త కార్యదర్శి పోశెట్టి, జిల్లా కార్యదర్శి అరీఫ్ మీర్జా, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీన, బోథ్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సృజన్, నైతం కృష్ణ,



అరవింద్, మల్లేపెల్లి ఆడెల్లు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

**-తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర చేపట్టిన జూనియర్ (జేపీఎస్) పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన



కార్యదర్శి బలరాం జాదవ్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ 9505 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిరంతరం కష్టపడు తున్నారన్నారు. వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# జూనియర్ కార్యదర్శుల బాధ్యతలు స్వీకరించబోము

బోథ్, ప్రభాతవార్త:



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల కాలం పూర్తయిందని కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం పూర్తి అయిన సందర్భంగా తమ ప్రొబేషనరీ కాలాన్ని డిక్లేర్ చేసి రెగ్యులర్ చేయాలని ఓపీఎస్‌లను జడ్పీఎస్‌లుగా కన్వర్ట్ చేయాలని సమ్మెలు చేపట్టారు. వారి స్థానాల్లో ఆయా గ్రామ పంచాయతీలోని సీనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇన్‌చార్జిలుగా నియమిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కార్యదర్శులు చేసే సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తూ వారి స్థానాల్లో బాధ్యతలు స్వీకరించబోమని తమకు బాధ్యతలు అప్పగించవద్దని మండల పరితషన అభివృద్ధి అధికారికి లేఖ ద్వారా తెలియజేయడం జరిగిందని సీనియర్ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ జీవన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల వైస్ ఎంపీపీ ధవ్ లే బాలాజీ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి శ్యాంపూర్‌లోని బాలాజీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మాతృమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు జాదవ్ సుమాన్ బాయి పితృవర్యులు బాదవ్ మన్నిరాం అనారోగ్యంతో బాధపడుతూ గత 5 రోజుల క్రితం మృతి చెందారు. వీరి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జన్నారం, మండల నాయకులు సృజన్, ఉట్నూర్ మండల నాయకులు కాటం రమేశ్, కేంద్రే రమేశ్, అరికిల్ల అశోక్, సాడిగే, రాజ్‌గోపాల్, గోపాల్, రాజారాం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని శ్యామ్‌పూర్ పంచాయతీ పరిధిలోని ఇంకారిగూడలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శ్యామ్‌పూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది నిర్వహించిన నెలవారీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి హాజరయ్యారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అంగన్‌వాడీల ద్వారా అందుతున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ టీచర్లు మహిళా కమిషన్ సభ్యురాలి దృష్టికి తీసుకొచ్చారు. ఆమె స్పందించిన ఆమె శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి తాను తీసుకెళ్తానన్నారు. అనంతరం ఈశ్వరి బాయిని అంగన్‌వాడీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంల సూపర్‌వైజర్ లింగమ్మ, టీచర్లు సంగీత, పూజ, సుమిత్ర, హీరాబాయి పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్ విడుదల

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో బీఎస్పీ జిల్లా కమిటీ పోస్టర్‌ను బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ భరోసా సభకు మే7న హైదరాబాద్‌లోని సరుర్ నగర్ స్టేడియంలో జరగబోయే తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయవతి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి జంగుబాపు, జిల్లా సంయుక్త కార్యదర్శి పోశెట్టి, కార్యదర్శి ఆరీఫ్ మీర్జా, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీన, నైతం కృష్ణ, సృజన్, అరవింద్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కోరుట గ్రామంలో బీజేపీలో భారీ చేరికలు

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కోరట గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఆధ్వర్యంలో యువకులు, మహిళలు భారీ సంఖ్యలో బీజేపీలోకి చేరారు. ఈసందర్భంగా పాయల శంకర్ మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలను మోసం చేయడం నమ్మించి వంచించడం అలవాటైందన్నారు. చనాక బ్యారేజ్ కోసం లక్షలు విలువ చేసే భూములను మాయ మాటలు చెప్పి తక్కువ ధరకు తీసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్, రమేశ్; అనిల్, రాజు, రఘుపతి, విజయ్, అంకత్ రమేశ్, రతన్‌రెడ్డి, మయూర్ చంద, గంగారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, చిల్కూరి జ్యోతిరెడ్డి, సునందరెడ్డి, సంతోష్, రమేశ్, వెంకన్న, ముకుంద్ పాల్గొన్నారు.

## డీఎస్పీ కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



మండలానికి చెందిన జగిత్యాల జిల్లా డీఎస్పీ ప్రకాష్ తల్లి రత్నపురం నర్సు బాయి ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్, డీఎప్పీ ప్రకాష్ స్వగ్రామం వారి నివాసంలోకి వెళ్లి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ డాక్టర్ జహీర్ ఉన్నారు.

## మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఎం పార్టీ జిల్ల కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మే డే ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించి, ర్యాలీలు, సభలు జరపాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మెన్‌కు సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :



ఇటీవల భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌గా నియమించబడ్డ రాజేష్‌బాబును బిద్రెల్లి గ్రామంలో బాసర ఎంపిపి సునీత విశ్వనాథ్ పటేల్, బాసర జడ్పిటిసి వసంత రమేష్‌లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఏఎంసి చైర్మెన్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఢగే దిగంబర్ ఉన్నారు.

# తపాలా సేవలు సద్వినియోగం చేసుకోండి

**- సబ్ డివిజన్ అధికారి ఎం.డి షఫీఉద్దీన్**

పెంబి, ప్రభాతవార్త :



తపాలశాఖ ప్రవేశపెట్టిన పథకాలను, తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ సబ్ డివిజినల్ అధికారి షఫీ ఉద్దీన్ అన్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలంలో పసుపుల, దొందరి, గంగపూర్, వెంకంపోచంపాడ్ గ్రామాలలో నూతన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లను నిర్మల్ సబ్ డివిజన్ అధికారి ఎం.డి.షఫీఉద్దీన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తపాలశాఖ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వినియోగదారులతో మాట్లాడుతూ తపాలా శాఖ గత 50 సంవత్సరాల కాలం నుంచి కాలానికి అనుగుణంగా సేవలు అందిస్తుందని తెలిపారు. డిజిటల్ పోటీ ప్రపంచంలో ప్రజలకు తపాల శాఖ డిజిటల్ సేవలు అందిస్తుందని అన్నారు. పట్టణంలోను, గ్రామంలోను తపాలా శాఖ ద్వారా ఆడపిల్లల కోసం పది సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం, 5 సంవత్సరాల రికవరింగ్ డిపాజిట్, యాక్సిడెంటల్, గ్రూపు జనరల్ ఇన్సురెన్స్ పాలసీలు వున్నాయని గ్రామీణ ప్రజల కోసం గ్రామీణ తపాలా జీవిత భీమా, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, గ్రాడ్యుయేషన్ ఉన్నవారి కోసం తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్‌తో తపాలా జీవిత భీమా పథకాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాజన్ సింగ్, మునీర్, బ్రాంచ్ పోస్టు మాస్టర్‌లు యన్.రాజన్న, ఆర్.శ్రీనివాస్, సాయి, సర్పంచ్ వసంత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన
# బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

**-అభినందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**

**-ఇద్దరికి ఎస్టీ విభాగంలో జాతీయ స్థాయి ర్యాంకులు**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం రోజున విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ రెండవ సెషన్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ బెల్లంపల్లి విద్యార్థులు సత్తాచాటారు. 32 మంది ఈ పరీక్ష వ్రాయగా 18మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో సిలివేరు వినయ్



81.37 శాతంతో కళాశాల టాప్‌గా నిలువగా తేజావత్ సిద్ధు(ఎస్టీ విభాగంలో 7008 జాతీయ స్థాయిలో ర్యాంకుతో మొదటి స్థానంలో నిలిచాడు. అదేవిధంగా ముంజం అంజన్న(74.98), ఎనగందుల మౌర్య (74.47), వైరాగడె రాహుల్ కుమార్(74.30) చునార్కర్ అఖిలేశ్వర్(71.31), తేజావత్ సిద్ధు(69.35) విద్యార్థులు ఉత్తమ శాతం సాధించి తరువాతి స్థానాల్లో నిలిచారన్నారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో పి.విశాల్(ఎస్టీ) 1109 ర్యాంకు సాధించడం గర్వంగా ఉందన్నారు. పరీక్షకు హాజరైనవారిలో సగానికి పైగా అడ్వాన్స్‌కు అర్హత పొందడమే కాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,రీజినల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపరాణి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఫోన్ ద్వారా విద్యార్థులను, ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగినేని శ్రీరామవర్మ, మిట్టా రమేష్, చందా లక్ష్మీ నారాయణ, సుంకరి అర్జున్, కట్ల రవీందర్, సురేష్ గౌడ్, సిబ్బంది సమేందర్, తేజశ్వి, రాజశేఖర్,ఐ.మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు మరియు బీజేపీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-డాక్టర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 17 మంది హాజరు కాగా వారిలో 7 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా లయన్ డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ శనివారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు .

## పలు కుటుంబాలను పరామర్శించిన
# మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం రోజు పరామర్శించారు. సోన్ మండలంలోని బొప్పారం గ్రామవాసులు ఉమ్మాయిగారి లింగారెడ్డి, ఆర్గుల లసుంబాయి, పాక్‌పట్ల గ్రామవాసి నక్కల గంగవ్వలు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మంత్రి వెంట పాక్‌పట్ల గ్రామ సర్పంచ్ ఎలచల గంగారెడ్డి, జడ్పీటీసి జీవన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ అంపోలి కృష్ణ ప్రసాద్ రెడ్డి, పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకయ్యగారి శ్రీనివాస్‌రెడ్డి, మొయినొద్దిన్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు భారతదేశంలోనే గొప్పవి

**-ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు భారతదేశంలోనే గొప్పవని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శనివారం మండలంలోని పెండల్‌వాద గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. బీజేపీ నాయకులు అనేది రామ ఆదేదేమో డ్రామా అని,ఎన్నికల దృశ్య బీజేపీ నాయకులు డ్రామాలు చేస్తా ఉంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం సంక్షేమ పథకాలతో ప్రజల వద్ద పని చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలు కులాలు సమానంగా ఆచరించ బడుతుంటే, వీరి మధ్య మతతత్వ రాజకీయాలు చేస్తూ ఎన్నికల వాతా వరణాన్ని సృష్టిస్తున్న బీజేపీ నాయకులు పబ్బం గడుపు తున్నారన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ టపాసులు పేల్చారు.అనంతరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కార్యకర్తలకు ప్రజలకు మధ్య ఉన్న సంక్షేమ పథకాలు ఆత్మీయతను వివరించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




## పనులను నిర్దేశిత సమయంలో
# పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త:



పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టే పనులను నిర్దేశిత సమయం లోపు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఎస్ఈ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. పీఆర్ ఎంఆర్ఆర్, ఎఫ్ఏఆర్ పనులకు సంబంధించి విస్తృతంగా చర్చించిన ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ రాజ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ చేపట్టనున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు గురైన రహదారులు, వంతెనల పనులతో పాటు ప్యాచ్ వర్క్‌ల కోసం ముప్పై అయిదు కోట్ల నిధులు మంజూరుయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో పీఆర్ఎస్ఈ వెంకట్రావ్, ఏఈ హరీశ్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల సమస్యలు
# పరిష్కరించాలని మంత్రికి వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల



సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం రోజు జిల్లా అతిథి అధ్యాపకులు రాష్ట్ర దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు డాక్టర్ ఎల్లుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకులకు ప్రతీనెల వేతనం రావడం లేదని, ఒక నెలలో తరగతుల వారీగా 72 క్లాసులకు వస్తేనే దానికి తగిన వేతనం అందిస్తున్నారని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తీవ్రమైన మానసిక ఒత్తిడికి అతిథి అధ్యాపకులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, అర్గుల నరేందర్, అల్లూరి తిరుపతి రెడ్డి, షహిస్తా, డాక్టర్ ఎల్లుల రంజిత్‌కుమార్, మురళీధర్, రేవెళ్ల దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్)
# భీమ్‌రావును సన్మానించిన జిల్లా ఎస్పి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :



అత్యుత్తమ సేవలందించి ఈనెల 30న బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పీ (ఏఆర్) భీమ్‌రావును జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో జిల్లా ఎస్పి కె.సురేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. భీమ్‌రావు గత సంవత్సరం మే నెలలో ఆసిఫాబాద్ జిల్లాకి బదిలీపై రాగా, ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో అదనపు డిసిపిగా బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిఅల్ల ఎస్పి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో భీమ్‌రావు చేసిన కృషిని గుర్తు చేశారు. జిల్లాలో ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు, స్పోర్ట్స్ మీట్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన పలు కార్యక్రమాలు విజయవంతం చేయడంలో భీమ్‌రావు కృషి మరువలేనిదని ఎస్పీ తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధత, సమయ పాలన పోలీస్‌శాఖలో చాలా ముఖ్యం ఈ విషయాల్లో భీమ్‌రావుచాలా ముందుండేవారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి పి. శ్రీనివాస్, సిఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు